www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 15 ఏప్రిల్ 2024 | 8 పేజీలు



వైఎస్ఆర్




అన్నమయ్య



మేత లేక బక్క చిక్కిన పశువులు

భారమవుతున్న పశుపోషణ

వేసవిలో సాగు, తాగు నీటి కష్టాలు అధికమయ్యాయి. కుంటలు, చెరువులు, బావులు అడుగంటిపోవడంతో చుక్కనీరు కనిపించని పరిస్థితి. భూములన్నీ బీడువారయ్యాయి. ఒకప్పుడు పచ్చదనంతో కన్పించే పొలాలు నేడు ఏడారిని తలపిస్తున్నాయి. కనీసం పశుగ్రాసం కూడా దొరకని దుస్థితి చేరింది. గ్రాసం లేకపోవడంతో పశువులు బక్కచిక్కిపోతున్నాయి. వాటిపైనే ఆధారపడి జీవిస్తున్న పాడి రైతుల పరిస్థితి ఆగమ్య గోచారంగా మారింది. ప్రభుత్వం నుంచి పాడి పరిశ్రమకు పోత్సాహం కరువైంది. దీంతో వాటిని ఎలా కాపాడుకోవాలో అర్థంకాని స్థితిలో పాడి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు పులివెందుల నియోజకవర్గంలోని పాడి రైతులు.



పశువులను పొలాల గట్టుల్లోకి తోలుకపోతున్న పాడి రైతు

8లో

- పశుగ్రాసం కోసం తిప్పలు
- ట్రాక్టర్ గడ్డి ధర రూ.20 వేలు
- కొనలేక కబేళాలకు తరలిస్తున్న వైనం
- బక్కచిక్కుతున్న గేదెలు
- తగ్గిన పాలదిగుబడి
- పాడి పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- ఆందోళనలో పాడి రైతులు





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయ్‌రామరాజు, అభిషిక్త్ కిషోర్

నవ భారత నిర్మాత 3లో

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

త్వరలో శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలంలోని ఆంధ్ర – కర్ణాటక సరిహద్దులోని తానామిట్ట చెక్ పోస్ట్ భద్రతను ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పి బి.కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి.కొత్తకోట ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దు ప్రాంతం అవడంతో మరింత ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సిఐ సూర్య నారాయణని ఆదేశించారు. ఎన్నికల వేళ కర్ణాటక నుంచి మద్యంతో పాటు డబ్బులు, ఇతర వస్తువులు బిల్లు లేకుండా ఎవరు తీసుకొచ్చిన, ఎంతటి వారైనా ఉపేక్షించరాదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే ఎంతటి వారైనా సరే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మదనపల్లి డిఎస్‌పి, నియోజవర్గం ఆర్ఓ రాఘవేంద్ర, నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్ మనోహర్, తహశీలాదర్ పుణ్యవతి, ఎంపిడిఒ నూర్జహాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్‌పోస్టు సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

నాటక కళలను కాపాడుకోవాలి 2లో

గుంతలమయంగా చెన్నారెడ్డిపల్లె రహదారి 6లో

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య : వైసిపి 7లో

రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలి 8లో



విశ్వనాధరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

రాష్ట్రంలో వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బద్వేల్ అనదపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాధరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా వైసిపి నాయకులు ఆయన్ను గజమాలతో సత్కరించి ప్రచారానికి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా విశ్వనాధరెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గంలో డాక్టర్ సుధాను, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల పట్టణ వైసిపి ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తాం

ప్రజాశక్తి-కడప

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ అనిల్ కుమార్, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య, అనుచర వర్గం పేర్కొన్నారు. ఆదివారం కడప వైసిపి జిల్లా కార్యాలయానికి వచ్చిన ఎంపీ అవినాష్ రెడ్డికి చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో కడప నగర వైసిపి నాయకులు ఎల్లారెడ్డి, కోలా కొండయ్య, రఘునాథ రెడ్డి, రిలయన్స్ మాధవ రెడ్డి, శివ , జమీల్, మనోజ్ కుమార్, బాష ఉన్నారు.

డ్రైవర్‌పై దాడి శోచనీయం

ప్రజాశక్తి- రాయచోటి

రామాపురం మండలం కల్పనాయని చెరువులో వైసిపి కార్యకర్తలు టిడిపి రథం డ్రైవర్ పై దాడి చేయడం హేయమైన చర్యని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు .ఆదివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనను ఇక్కడ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది అన్నారు. కావున తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ నియోజకవర్గంలో అన్ని మండల గ్రామాలను తన తిరుగుతున్నానని చెప్పారు. కల్పనాయని చెరువులో వైసిపి నాయకులు ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు.

గుండె ఆపరేషన్లు విజయవంతం

ప్రజాశక్తి -కడప అర్బన్

ఉమ్మడి కడప జిల్లాల్లో మొట్టమొదటి సారిగా 500పైగా గుండె ఆపరేషన్లు శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహించామని గుండె ఆపరేషన్ల నిష్టాతులు డాక్టర్ అశోక్‌కుమార్ డాక్టర్ నరేష్‌కుమార్, నిమ్స్ డాక్టర్ ప్రమోద తెలిపారు. ఆదివారం క్రిష్టియన్ లైన్‌లోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప వాసులకు గుండె ఆపరేషన్ల కోసం హైదరాబాద్, చెన్నై మహానగరాలకు వెళ్లకుండా అక్కడి వైద్యానికి ధీటుగా 99శాతం విజయవంతతో ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. సమావేశంలో ఎఒ శరత్‌బాబు, మేనేజర్ హరినాథ్, నరేష్, మౌలాలి పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైద్యులు, ఎఒ శరత్‌బాబు

వడ్డెరల హక్కులకు ప్రాధాన్యత కల్పిస్తాం

- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

టిడిపి అధికారంలోకి రాగానే ఎంతోకాలంగా అన్ని రంగాలలో హక్కులు కోల్పోతున్న వడ్డెరలకు ప్రాధాన్యత కల్పిస్తామని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గం స్థాయి వడ్డెర్ల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక అజయ్ కల్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యావంతుల వేదిక నాయకులు జీవానందం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ నిర్మాణాలలోనైనా వడ్డెరల పాత్ర గణనీయమైదదని, వారికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడంలో అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టులు, భవన నిర్మాణం జరగాలన్నా, రోడ్ల నిర్మాణం జరగాలన్నా వడ్డెరలు లేనిదే జరిగే పని కాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల కోసం పుట్టిన పార్టీ అని ముఖ్యంగా వృత్తిపరంగా వడ్డెరలకు ఉన్న హక్కులకు ప్రాధాన్యత ఇచ్చామని ఇక మీదట కూడా అన్ని రంగాలలో కూడా వడ్డెరలకు సింహభాగాన్ని కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రతి మండలానికి రెండు అతిపెద్ద వడ్డెర కాలనీ లు కట్టిస్తామని ప్రతి మండలానికి ఒక కమ్యూనిటీ హాల్ను నిర్మాణం చేపడతామని కాయకష్టం చేసే వడ్డెరలకే క్వారీలు దక్కేటట్లు చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎపి వడ్డెర విద్యా వంతుల వేదిక లీగల్ అడ్వైజర్ టి.ఈశ్వర్, రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ బాషా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రయివేట్ విద్యా సంస్థలకు అండగా ఉంటాం



సదస్సులో మాట్లాడుతున్న టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రయివేట్ విద్యా సంస్థలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి అన్నారు. ఆదివారం కెజి టూ పిజి ప్రయివేట్ విద్యాసంస్థల జెఎసి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ కల్యాణమండపంలో విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నత చదువులు దూరం చేసేల వైసిపి ప్రభుత్వం వ్యహరిస్తుందని విమర్శించారు. ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా వేధిస్తుందని పేర్కొన్నారు. తల్లుల ఖాతాల్లో విద్యార్థుల డబ్బులు వేయడం వల్ల ప్రయివేట్ యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే యాజమాన్యాలకు అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వాన్ని ఆర్థిక భారం నుంచి ఉపశమనం కల్పిస్తున్నాయని చెప్పారు. వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. జెఎసి రాష్ట్ర కన్వీనర్ మదన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం యాజమాన్యం ఖాతాలో వేసే వారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక తల్లుల ఖాతాలో వేయడం వల్ల ఎన్నో పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు. విద్యా దీవేన, వసతి దీవేన ప్రభుత్వం తల్లుల ఖాతాలో వేసినా ఇప్పటికి అవి బ్యాంక్ అకౌంట్‌లో పడలేదని చెప్పారు. ఎల్‌కెజి, యుకెజికి రూ.15వేలు ఫీజులు తీసుకుంటున్న ఈ తరుణంలో బిఇడి విద్యార్థికి రూ.9వేలు తీసుకోవాలని ప్రభుత్వం ఫీజు నిర్ణయించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపి ప్రయివేట్ స్కూల్స్ జెఎసి చైర్మన్ జోగిరామిరెడ్డి, పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాటక కళలను కాపాడుకోవాలి

శ్రీ వెంకటేశ్వర సాంస్కృతిక కళామండలి ప్రధాన కార్యదర్శి, నటుడు మధుబాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి సంవత్సరం కందుకూరి వీరిలింగం పంతులు జయింతిని పురస్కరించుకుని ఈ నెల 16న నాటకరంగ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించుకోవడం విశేషం. ఈ సందర్భంగా కడప వైవీయూ పరిధిలోని సి.పి.బ్రౌన్ గ్రంథాలయం నిర్వహిస్తున్న కార్యక్రమంలో శ్రీ కష్ణ రాయభారం నుంచి సెంటర్ సీనులో కృష్ణుడిగా నటిస్తున్న ప్రముఖ రంగస్థల నటులు యస్. మధుబాబు నాటకరంగం అవశ్యకత గురించి ప్రజాశక్తికి తెలియజేశారు. భారత దేశం సంస్కృతి సంప్ర దాయాలను ప్రతిబింబించే పౌరాణిక నాటకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు, కులమతాలకు, స్త్రీ పురుషులకు అతీతంగా అందరూ ఒక చోట చేరి తిలకించి ప్రజలు చైతన్య వంతులను చేసే ఒక గొప్ప సంస్కృతి కల్గిందే నాటకరంగం అన్నారు. ప్రపంచంలో ఏ భాషకు లేనటువంటి గొప్ప ప్రత్యేకత తెలుగు పద్యనాటకరంగానికి ఉందని పేర్కొన్నారు. తెలుగు నాటక రంగానికే కాక ప్రపంచ నాటక రంగానికే నాటక రంగం విశిష్టతను నేర్పించిన సురభి కళాకారులు పుట్టినది మన జిల్లాలోనే అన్నారు. తాను కడప నగరం, బుగ్గ అగ్రహారంలో నాగమ్మ, చిన్నమునెయ్య దంపతులకు జన్మించానని, 13వ ఏటనే నాటకాల మీద మక్కువతో 1992 - 1993 సంవత్సరంలో రామకృష్ణ అనే గురువు దగ్గర శిష్యునిగా చేరానని తెలిపారు. అప్పట్లో పౌరాణిక నాటకాలైన శ్రీకష్ణ తులాభారం నుంచి శ్రీకష్ణుడు, నారదుడు, గయోపాఖ్యానం నుంచి శ్రీకష్ణుడు, అర్జునుడు, రామాంజనేయ యద్ధం నుంచి శ్రీ రాముడు, ఆంజనే యుడు, సత్య హరిశ్చంద్ర నుంచి నక్షత్రక, చింతామణి నుంచి భవాని, వరూదిని నుంచి ప్రవరాఖ్యుడు, తారాశసాంకం నుంచి చంద్రుడు, శ్రీ కష్ణ రాయభారం నుంచి శ్రీకష్ణుడు, సహదేవుడు, తదితర పాత్రలను నేర్చుకుని నాటకాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. నాటక రంగంలో నక్షత్రక, భవాని, శ్రీ కష్ణుడు వంటి పాత్రలు మంచి పేరు తెచ్చిపెట్టాయని పేర్కొన్నారు. ఇప్పటికీ ఏడాదికి 40 వరకు నాటక ప్రదర్శనలు చేస్తున్నానని తెలిపారు. నంది, ప్రశంసా పత్రాలు పొంది నట్లు పేర్కొన్నారు. 2017వ సంవత్సరం ప్రభుత్వం నుంచి కందుకూరి విశిష్ట పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. వై.ఎస్. రాజ శేఖర రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు శత రూపాలు అనే కార్యక్రమం ద్వారా 30 రోజులు నాటక ప్రదర్శనలు చేశామని పేర్కొన్నారు. ప్రభు త్వం నాటక రంగాన్ని ప్రోత్సహితే మళ్లీ కళలపై ఆధారపడి జీవ నం సాగిస్తున్న కళాకారులను ప్రోచ్చాహించినట్లవుతుందని పేర్కొన్నారు.



శ్రీకృష్ణుడి వేషధారణలో ఎస్.మధుబాబు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి -రాయచోటి

అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 101 కి ఫోన్ చేయాలన్నారు. ఇళ్ల యజమానులు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఇంటిలోని వస్తువులను అల్మరాలు సెల్పులలో సక్రమంగా ఉంచుకోవాలన్నారు. చిన్నపిల్లలకు లైటర్లు అగ్గిపెట్టెలు టపాకాయలు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో ఉంచరాదన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అధికారి అనిల్ కుమార్, ఆర్‌డిఓ రంగస్వామి, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాయి దాడి ఓ జగన్నాటకం : 'చమర్తి'

ప్రజాశక్తి - రాయచోటి

ముఖ్యమంత్రిపై రాయి దాడి ఘటన ముందే భద్రత అధికారులకు తెలుసు ఇది ఓ జగన్ నాటకమే, జగన్మోహన్ రెడ్డి వారి బృందం ఆడిన ఓ డ్రామా అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి డ్రామా రక్తి కట్టించాలంటే తక్షణమే గులకరాయి ఘటనపై స్థానిక పోలీసులచే కాకుండా సిబిఐ దర్యాప్తు చేయించాలని పేర్కొన్నారు. సిబిఐ విచారణ చేపడితే కోడికత్తి ,గులకరాయి జగన్మోహన్‌రెడ్డి డ్రామాలు బయట పడుతాయని చెప్పారు. గడిచిన ఐదేళ్లల్లో వైసిపి ప్రభుత్వం అరాచకం తప్ప అభివృద్ధి లేదని, ఒక పరిశ్రమ రాలేదు, ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని వాపోయారు. జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవడంతో వైసిపి కొత్త డ్రామాకు తెర లేపారని, గొడ్డలి వేటు, కోడి కత్తి డ్రామాలు అయిపోయి ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

వారసత్వ సంపదకు నిలయం వైఎస్ఆర్ జిల్లా

ప్రజాశక్తి - కడప అర్బన్

వైఎస్సార్ జిల్లా అపురూప వారసత్వ సంపదకు నిలయమని ప్రముఖ వైద్యులు ఓబుల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా సంస్థ సభ్యులు పుష్పగిరి వారసత్వ క్షేత్ర పర్యటన చేశారు. బస్సు యాత్రను ఆయన కెఎస్‌ఆర్‌ఎం కళాశాల కరస్పాండెంట్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి(నాని)తో కలిసి పచ్చజెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటాక్ ద్వారా జిల్లాలోని మరుగున పడిన వారసత్వ సంపదకు గుర్తింపు తెచ్చి వాటిని రక్షించుకుని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు జరుగుతున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజుల ఆధ్వర్యంలో 70 మంది సభ్యులు యాత్రకు కుటుంబాలతో సహా తరలి వెళ్లారు. తొలుత గుట్టపైగల శ్రీ చెన్నకేశవస్వామి, సాక్షి మల్లేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుని విలువైన, అత్యంత ప్రాచీనమైన శాసనాలు, శిల్పసంపదను దర్శించుకున్నారు.

భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

ప్రజాశక్తి - కడప/ కడప అర్బన్ : నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించు కొని ఆదివారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్‌తోపాటు జెసి గణేష్ కుమార్, డిఆర్ఒ గంగాధర్‌గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. **ఎస్‌పి ఆధ్వర్యంలో..** జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల కార్యక్రమంలో ఎస్‌పి సిద్ధార్థకౌశల్ పాల్గొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) లోసారి సుధాకర్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్. ఎస్.వి కృష్ణారావు, ఎఆర్‌డిఎస్‌పి మురళీధర్, ఆర్‌ఐ ఆనంద్, శ్రీశైల రెడ్డి, టైటాస్, వీరేష్ ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు . **సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..** డిఆర్వో గంగాధర గౌడ్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, మైనారిటీ, ఎస్‌సి కార్పొరేషన్ల ఇడి డా. వి.బ్రహ్మయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వీరన్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. **ఎంపీ అవినాష్‌రెడ్డి నివాళి..** కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్. అవినాష్ రెడ్డి వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైసిపి జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, ఆర్టిసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానిక పూలమాలవేసి నివాళు లర్పించారు. **పిడిఎస్‌యు ఆధ్వర్యంలో..** అంబేద్కర్ జయంతి సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, పిఓడబ్ల్యూ నాయకురాలు సుజాత,రాణి, మీనాక్షి, స్వాతి,శ్రీలేఖ, నవాల్, కాంత,ప్రభావతి, శ్రావణి, మహిత, వరలక్ష్మి, తులసి, జయ, హసీనా, శ్రీలక్ష్మి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మోహన్, చందు పాల్గొన్నారు. **సిఐటియు ఆధ్వర్యంలో..** ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని రక్షించడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, రామ్మోహన్, మనోహర్, ప్రసాద్, గోవిందు, దేవర పాల్గొన్నారు. **డాక్టర్ వైఎస్ఆర్ ఎఎఫ్‌ఎయులో..** జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్‌రెడ్డి, నేషనల్ ఈవెంట్ కో-ఆర్డినేటర్ మనోహర్ రావ్, జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రదీప్ కుమార్, ఉదయ ప్రకాష్ రెడ్డి,రమాదేవి పాల్గొన్నారు. **ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో...** కడప నగరంలో భారత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. **కెఎస్ఆర్ఎం, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో..** అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థి విద్యార్థినులు 'జై భీం' అన్న నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి, కరస్పాండెంట్ రాజేశ్వరి, కెఎస్ఆర్ఎం ప్రిన్సిపల్ విఎస్ఎస్ మూర్తి, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్‌బాబు, ప్రభాకర్, జాన్ దేవానంద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డిపల్లి మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శి అభినయ్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు. **ఎస్‌టియు ఆధ్వర్యంలో..** అంబేద్కర్ జయంతి సందర్భంగా కడప జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్‌టియు కడప జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాష, కడప రీజియన్ కన్వీనర్ అబ్దుల్ వాజీద్, నగర అధ్యక్షులు సాదిక్ అలి, జిల్లా నాయకులు సునీల్ కుమార్, సికందర్, ఫక్రుద్దిన్ ఘనంగా నివాళు లర్పించారు. **ఆపస్ ఆధ్వర్యంలో..** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని కడప కలెక్టరేట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకట్రామిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రెడ్డయ్య, రఘు ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. **ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** కడప కొత్త కలెక్టరేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం. త్రివిక్రమ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, పస్తుం అంజి, నగర ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, జిల్లా కార్యదర్శి పట్టుపోగుల సుబ్బారావు, జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు కావేటి ప్రతాప్ యాదవ్, ఓబులేసు యాదవ్ పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో..** అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, వెంకటర మణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, మహిళ నాయకురాలు శ్యామలాదేవి, డిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు సుల్తాన్, సూర్యనారాయణ, హరిప్రసాద్, సాంబశివుడు పాల్గొ న్నారు. **రాయచోటి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. భారతరత్న డా.బిఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్‌డిఒ రంగస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **చెన్నూరు :** రామనపల్లె గ్రామంలోని ఎంపిపిఎస్ రామనపల్లె పాఠశాలలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తంగేళ్ళ గురయ్యా, రామనపల్లె, సంఘ సభ్యులు సుమన్, బాలకృష్ణ, సుబ్బరా యుడు, వెంకటరమణ, రామయ్య, యూత్ సభ్యులు శివ రాజేష్, ప్రజలు పాల్గొన్నారు. **బద్వేలు :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ్ కుమార్ అన్నారు. స్థానిక బద్వేల్ పట్టణంలోని పిఎస్ భవనంలో డివైఎఫ్ఐ,, కెవిపిఎస్, ఐద్వా, మహిళా సం ఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున ,కెవిపిఎస్ పట్టణ అధ్యక్షుడు సగిలిరాయప్ప, సిఐటియు పట్టణ కో- కన్వీనర్ పి కొండయ్య, ఐద్వా పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, డివైఎఫ్ఐ పట్టణ మహిళా కో కన్వీనర్ నాగలక్ష్మి, పట్టణ డివైఎఫ్ఐ నాయకులు యువరాజ్ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌డి విజయజ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అన్వర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. **మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో..** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని మున్సి పల్ కమీషనర్ వాసుబాబు అన్నారు. **రాయచోటి టౌన్ :** అంబేద్కర్ గొప్ప విద్యావేత్త అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని సిఐటియు మండల కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన సిఐటియు కార్యాల యంలో ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్ చిత్రప టానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. జబీర్, కెవిపియాస్ జిల్లా అధ్యక్షుడు డిసి.వెంకటయ్య, సిఐటియు మండల కార్యదర్శి డి.భాగ్య లక్ష్మి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు యస్.ఫయాజ్, ఖాజాబీ, అరుణ, విజయ, శంకరమ్మ, పద్మజ, ఆదిలక్ష్మి, కవిత, లక్ష్మిదేవి, ఫ్యారీజన్, నాగరాజు, స్కీం వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



రాజంపేట :అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

మదనపల్లి : కుల నిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి దళితులు, మహిళలు, అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోతు న్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కుల నిర్మూలనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. **పులివెందుల రూరల్ :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంశక్తితో ఎదిగిన మహనీయుడని జేఎన్టీయూ పులివెందుల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణా రెడ్డి అన్నారు. ఆదివారం యూనివర్సిటీ ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు **జమ్మలమడుగు రూరల్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వద్దనున్న ఆయన విగ్రహానికి టిడిపి కడప పార్లమెంటు అభ్యర్థి భూపేష్ సుబ్బరామి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిర్రు సంతోష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **వైసిపి నేతల ఆధ్వర్యంలో..** భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దార్శనికుడు భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ వేల్పుల శివమ్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు, డైరెక్టర్ మార్బుల్ శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. కిరణ్, గోరిగ వెంకటేష్, ఉమా పాల్గొన్నారు. **ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో..** అంబే ద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు జంగాల మునిస్వామి మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు జి రవీంద్ర మాదిగ, ఎంఎస్‌పి సి పాపోడు మాదిగ, కె రాజశేఖర్ మాదిగ, హరికృష్ణ మాదిగ, హుస్సేన్ మాదిగ, ఓబులేష్ మాదిగ, చంద్రశేఖర్ మాదిగ, సుబ్బు మాదిగ, పెద్దలయ్య మాదిగ, చంద్రుడు మాదిగ, నాగార్జున పాల్గొన్నారు. **ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో..** అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచికే బాబు, ఓబయ్య పాల్గొన్నారు. **చేనేత కార్మిక సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో..** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు వీరనాలశివ నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, డివైఎఫ్ఐ నాయకులు నాగేంద్ర, మహేష్ పాల్గొన్నారు. **మైదుకూరు :** మాల మహానాడు యూత్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షుడు తిట్ల చిట్టిబాబు మాట్లాడారు. సలహా దారుడు ఐతాబాబు, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి చిన్న మాధవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, పిల్లి సుమంత్ పాల్గొన్నారు. **ఖాజీపేట :** భారత రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, రాజకీయ నేతలు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీడబ్ల్యూ బంగ్లా సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పత్తూరు ఓబన్న, అకడమిక్ కమిటీ మెంబర్ మీసాల మున్నయ్య పాల్గొన్నారు. **కలకడ:** బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కలకడ బస్టాండ్‌లో మాలమహానాడు మాల మహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కున్నారు. కార్యక్రమంలో మాల మహానాడు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దామోదర, మండల అధ్య క్షులు రెడ్డికిరణ్, మాల మహానాడు అధ్యక్షులు రజనీకాంత్, కార్యదర్శులు ఆంజనేయులు, ఓబు లేసు, నటరాజ, మండల ఉపాధ్యక్షులు రెడ్డప్ప, కోశాధికారి చంద్రశేఖర, ఎంవిఎస్ జిల్లా నాయ కులు శ్రీనివాసులు, దళితులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. పట్టణంలోని జ్యోతి చౌక్ వద్ద ఆయన విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్ చేసి, బాణ సంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షుడు పలక వెంకటేష్, బాస్ నాయకులు సింగన్న, సచిన్, కోగర్‌మాధవ, కోగర్ వెంకటేష్, సొట్ట గంగాద్రి, లక్ష్మణ, ఆకాష్, పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** భారత రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా గుండయ్యానాయుడు, జనసేన నాయకులు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మైసూరువారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్త వెంకటేష్, దళిత నాయకులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండల కేంద్రమైన నిమ్మనపల్లి బస్టాండ్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత సం ఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, రాజన్న, చిన్నబాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వీరనాల మాణిక్యం, ఎంఆర్‌పిఎస్ నాయకులు రెడ్డినారాయణ, సుధా కర, కొమ్ము వెంకటేష్, బాస్ అధ్యక్షులు చెంద్రాయుడు పాల్గొ న్నారు. **పీలేరు:** పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్, మాల మహానాడు నాయకులు సంయుక్తంగా ఈ కార్య్ర కమాన్ని నిర్వహించాయి. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **సుండుపల్లి:** సుండుపల్లెలో ఉన్న ప్రజాసంఘాల సమైక్య సంఘం బండి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దళిత నాయకులు దళిత సంఘాలు కె.వి రమణయ్య, డివి.రమణయ్య, ప్రదీప్ నాగరాజా పాల్గొన్నారు. **కలికిరి:** మాలమహానాడు రాయలసీమ జిల్లాల గౌరవ అధ్యక్షుడు విహరి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజర య్యారు. **రాజంపేట అర్బన్ :** అంబేద్కర్ జయంతి సంద ర్భంగా సిపిఎం, సిపిఐ, ఎస్ఎఫ్ఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో జాతీయ రహదారిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, రవి పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలో గుర్ర ప్పగారిపల్లి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ చంద్రమోహన్ పూలమాలవేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. **లక్కిరెడ్డిపల్లి:** అంబేద్కర్ జయంతిని బిసి వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్. యలంకూరి భరత్ కుమార్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో రవి ఆచారి, సాదుల్లా ఖాన్, బసయ్య, రమణ పాల్గొన్నారు.



కె.మానసన(ఎంపిసి) యాస్మిన్(ఎంపిసి) జి.ఈశ(బైపిసి) జి.ఉష(సిఇసి)

సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

2023-24 విద్యా సంవత్సరానికి మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో పీలేరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారని కరస్పాండెంట్ ఆర్. సుధానందరెడ్డి, ప్రిన్సిపల్ కె.నాగార్జున రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపులో కె.మానస 985మార్కులు, హెచ్‌వి. తనుజశ్రీ 977, ఎస్. అమీనా 974 మార్కులు బైపిసి గ్రూపులో పి. సుప్రజ 938 మార్కులు సాధించారని అన్నారు. ఎంపిసిలో ఎస్. యాస్మిన్ 461మార్కులు, బి. రెడ్డిలక్ష్మీ 459 మార్కులు, సిఇసిలో జి.ఉష 480, డి.పల్లవి 476, పి. గ్రీష్మ 471మార్కులు, బైపిసి గ్రూపులో జి.ఈష 418, ఎం.రూపిక 417 మార్కులు సాధించినట్లు చెప్పారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు 25 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరంలో 400 మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్లు పి.జనార్ధనరెడ్డి, ఎం.లోకేశ్వరరెడ్డి. ఎన్.చంద్రశేఖర్ నాయుడు, ఎస్.చంద్రశేఖర్, అధ్యాపక బృందం మిఠాయిలు తినిపించి విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-కలికిరి

రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుట్ట పాలెం పంచాయతీలో కూటమి అభ్యర్థులైన టిడిపి నల్లారి సోదరులు కిరణ్, కిషోర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింట ప్రకారం నిర్వహించారు. పంచాయతీలో గుట్టపాలెం, జంగంపల్లి, కురవపల్లి, దిగువ ఖమ్మం వారి పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టో ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్, నల్లారి సోదరులు ఆనంద రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, మాజీ ఎంపిటిసి యతేంద్ర, వెంకటరమణ, బయన్న, కరుణాకర, మునీంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో నాయకులు

టిడిపి హయాంలోనే బిసిలకు పెద్దపీట

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతి మిట్టపల్లి గ్రామంలో ఆదివారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు పెద్దపీట వేసేది చంద్రబాబు మాత్రమేని, బిసిలంతా ఏకమై వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు.వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం జరిగిందని దుయ్యబట్టారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో బిసిలు దగా పడ్డారన్నారని అన్నారు. వైసిపిలో బిసి నేతలకు ప్రజలకు గౌరవం దక్కలేదన్నారు. నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో బిసిలను అణచివేసే ప్రయత్నం చేశారే తప్ప వారి అభ్యున్నతికి పాటుపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో బీసిలకు చెందిన దాదాపు 30 సంక్షేమ పథకాలను రద్దుచేశారని అన్నారు. బెస్ట్ అడైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్,స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేసి బిసిలను చదువులకు దూరం చేశారన్నారని పేర్కొన్నారు. బసి కార్పోరేషన్లకు నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. టిడిపి గెలుపు కోసం మండలంలోని బిసి లంతా ఉమ్మడిగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిసిల అభ్యున్నతి కోసం సామాజికంగా, రాజాకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు టిడిపి ప్రోత్సహించిందన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి మొక్కుబడిగా 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నామమాత్రం నిధులు కూడా ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేశారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, గంగప్ప, నాగరాజ , సోమశేఖర్, మల్లికార్జున, సురేంద్ర నాయుడు, జయకృష్ణ, శంకర, రమేష్ , రవనప్ప , యరమనే రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల విజయకేతనం



సోమేశ్వర నాయక్ పూజిత మోబినా

హవా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

2024 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తమ సత్తాను చాటారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ శుక్రవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు 120 మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 73 మంది ఉత్తీర్ణులై 60 శాతం ఫలితాలను సాధించారు. వీరిలో ఇంగ్లీష్ మీడియం సీనియర్ ఎంపిసి విద్యార్థి ఎం.సోమేశ్వర నాయక్ 965 మార్కులు, సీనియర్ బైపీసీ విద్యార్థిని జి. లలిత 807, సీనియర్ సిఇసి విద్యార్థి ఎం.తాసీఫ్ 863, సీనియర్ హెచ్ఇసి విద్యార్థిని ఎస్.మొబీన 894, సీనియర్ ఎంఎల్‌టి విద్యార్థిని సి. పూజిత 908 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఎండపల్లి వెంకటరెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 174 మంది హాజరు కాగా వారిలో 67 మంది విద్యార్థులు పాసై 38 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.ఇంగ్లీష్ మీడియం జూనియర్ సిఇసి విద్యార్థిని జె. నాగపుష్ప 440, ఎంఎల్‌టి విద్యార్థిని ఎస్. వర్షిని 455 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. పీలేరు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినిలు 84 మంది ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 37 మంది ఉత్తీర్ణులై 44 శాతం ఫలితాలను, జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 57 మంది హాజరు కాగా వారిలో 32 మంది పాసై 56 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారని కళాశాల ప్రిన్సిపల్ వసంతమ్మ తెలిపారు. వీరిలో సీనియర్ సిఇసి విద్యార్థిని తనియా సుల్తానా945 మార్కులు, హెచ్‌ఆర్ సుమీయ 932, బైపిసి విద్యార్థిని ఎస్.మధులత 868, ఎంపీసీ విద్యార్థిని ఎం.ప్రదీప 826, సిఇసి విద్యార్థిని ఎం.నందిని 810 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ సిఇసి విద్యార్థిని చిలకమ్మ 452, బి.పూజ 449 మార్కులు సాధించారని అన్నారు. స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 26 మందికి 25 మంది పరీక్షలకు హాజరుకాగా వారిలో 21 మంది పాసై 84 శాతం ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు 29 మంది విద్యార్థులు హాజరై 20 మంది పాసై 69 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కరుణ చెప్పారు. వీరిలో సీనియర్ సిఈసి విద్యార్థిని బి.వసుంధర 847 మార్కులు సాధించిందని, జూనియర్ హెచ్ఇసి విద్యార్థిని జికె హాసిని 417 మా ర్కులు సాధిం చిం దని అదే గ్రూపుకు చెందిన మరో విద్యార్థిని కె.సు స్మిత 410 మార్కులు సాధించిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 62 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు పాసయి 40 శాతం పరీక్ష ఫలితాలు సాధించారు. ఎంపిసిలో కే రెడ్డిశేఖర్ 470 మార్కులకు గాను 359, బైపిసిలో బి.శ్రావణి 358, సిఇసిలో వెంకటరమణ 411 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. 49 మంది విద్యార్థులకు గాను 39 మంది పాసై 61 శాతం ఫలితాలు సాధించారు. కె.కిరణ్మయి ఎంపిసిలో 1000 మార్కులకు గాను 914, బి.సాయి విష్ణు స్వరూప్, బైపిసిలో 814 మార్కులు, శంషావలి ఎంపిసిలో 823 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ సాయి శంకర్ రెడ్డి తెలిపారు. మోడల్ స్కూల్లో జూనియర్ ఇంటర్‌లోఎంపిసి, ఎంఇసి, బైపిసి సిఇసి గ్రూపులలో 70 మంది విద్యార్థులకు గాను 28 మంది ఉత్తీర్ణులై 40 శాతం ఫలితాలు సాధించారు. ఎంపిసిలో ఎస్.సానియా 401 మార్కు ఎంఇసిలో శ్రీ మానస 469 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో 53 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు పాసై 51 శాతం ఫలితాలు సాధించారు. బైపిసిలో జిజసంధ్య 903 మార్కులు సిఇసిలో జి.చెంచమ్మ 833 మార్కులు, ఎంపిసిలో స్నేహితరెడ్డి 887 మార్కుల మొదటి స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ తెలిపారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో జూనియర్ ఇంటర్‌లో బైపిసిలో 9 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా జీరో పలితాలు వచ్చాయి. సీనియర్ ఇంటర్‌లో 14 మంది బాలికల గాను నలుగురు పాసై 29 శాతం ఫలితాలు సాధించారు. బైపిసిలో బ్రహ్మశ్రీ 780 మార్కులు, చందన 756 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

శ్రీ విశ్వహిత మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక శ్రీ విశ్వహిత మాస్టర్ మైండ్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ పి.ఉదయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి గ్రూప్ నందు పి.జోషిత 972 మార్పులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. కె.హిమజ 965 మార్కులు, ఎంఇసిలో ఎస్.హర్షియా 976 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూప్‌లోతేజశ్రీ 461మార్కులు సాధించి నట్లు తెలిపారు. సిఇసిలో శృతిలయ 478మార్కులు సాధించింద న్నారు. యుక్త 468 మార్కులు సాధించి మదనపల్లి పట్టణంలో తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. ఇంతటి కృషికి కారకులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభచాటిన బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ సాధించారని ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో మళ్లీ తహీరా సమర్ 979 సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.బైపిసిలో గీతా మాధురి 964 మార్కులు సాధించి కళాశాలలో ద్వితీయ స్థానాన్ని, సిఇసిలో సమీరా 951 మార్కులు సాధించి తృతీయ స్థానాన్ని కైవసం చేస్తుందని తెలిపారు. హెచ్ఇసిలో మహిమ 818మార్కులు, సబ్రిన్ 809 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపిసిలో లక్ష్మీ భవాని 423 మార్కులు, బైపిసిలోలో సబాహుల్ ఫిర్దోర్431 మార్కులు, సిఇసిలో సమీరా467 హెచ్ఇసిలో ఇక్ రా471 మార్పులు సాధించారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

శ్రీ మేధ విద్యార్థుల విజయభేరి



ఎస్.ఎం కేతన(ఎంపిసి) ఇస్మత్‌సారా(బైసిపి) ఎస్.సబీల్(సిఇసి) ఎస్.నబిహాసుల్తానా(ఎంపిసి) యర్రమ్మ(సిఇసి)

ప్రజాశక్తి-పీలేరు

2023-24 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పీలేరు శ్రీమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాంధించి టౌన్ టాపర్స్‌గా నిలిచారని ఆ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఎస్.లోకేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన తమ కళాశాల విద్యార్థులు సాధించిన ఇంటర్ ఫలితాల వివరాలను తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపు విద్యార్థిని ఎస్.ఎం.కేతన 462 మార్కులు, బైపిసి గ్రూపులో ఎస్. సారా 420 మార్కులతో టౌన్ టాపర్స్ గా నిలిచారని అన్నారు. సిఇసి గ్రూపులో 439 మార్కులు పొందినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి గ్రూపు విద్యార్థిని ఎస్. నబిహా సుల్తానా 972 మార్కులు, సిఇసి గ్రూపులో పి. ఎర్రమ్మ 956 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనలో ఏడాదికి ఏడాది తమ సత్తా చాటుతూ తాము చదివే కళాశాలకు, అధ్యాపక బృందానికి పేరు, ప్రఖ్యాతలు సాధించారని అభినందించారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-చిన్నమండ్యెం

మండలంలోని కలిచెర్ల పంచాయతీలోని 93 ,95 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్తకిషోర్, ఎస్‌పి బి.కృష్ణారావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో సౌక ర్యాలను గురించి ఆరాతీశారు. అనతరం ఎంపిపి పూర్ణచంద్రిక రమేష్ మండలంలో నీటి సమస్య గురించి కలెక్టర్ దృష్టికి తీసునిపోయారు. తాగునీటి సమస్య ను పరిష్కరించడానికి చర్యలు తీసుకోటాని కలెక్టర్ తెలిపారు. అనంతరం కేంద్రసాయుధ దళాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక సాయిదళంతో ఎస్ఎస్‌బి మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, మొలకలచెరువు సిఐ తమ్మి శెట్టి మధు, పెద్దమండ్యం ఎస్ఐ చెన్నకేసవ, తహశీల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపిడిఒ వెంకట్రామయ్య , సెక్టార్ అధికారి గాజుల రామకృష్ణ, డిటి గౌరీశంకర్, ఆర్ ఐ రమేష్, విఆర్ఓ శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శిలు ఓబులమ్మ, బాలాజీ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రాయచోటి డిఎస్‌పి మహబూబ్‌బాషా తెలిపారు. ఆదివారం డిఎస్‌పి మండలంలోని తలుపుల, అగ్రహారం, కొండ్రెడ్డిగారిపల్లెలో పర్యటించి సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఓటు విలువలను ప్రజలకు తెలియజేస్తూ, ఓటు అవసరం, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎవరికీ భయపడకుండా తమకు నచ్చిన అభ్యర్థులకు తమ ఓటును వేయాలని అన్నారు. పల్లెల్లో కానీ, పట్టణాల్లో కానీ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ, సామాన్య జనజీవనానికి అంతరాయం కలిగించే విధంగా ప్రవర్తిస్తే తమకు వెంటనే సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. కార్యక్రమాల్లో పీలేరు సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు, సిబ్బంది, కేంద్ర బలగాలు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి మహబూబ్‌బాషా



పేకాటరాయుళ్ల అరెస్టును చూపుతున్న పోలీసులు

ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కలకడ

ఆరుగురు పేకాటరాయలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని కె.దొడ్డిపల్లి పంచాయతీ సమీపంలో ఉన్న గొల్లవాని చెరువు వద్ద ఉన్న వేపచెట్టు కింద పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న ప్రసాద్, చలపతి, కృష్ణయ్య , శేఖర్ ,భగవాన్ భాను లను పట్టుకొని వారి వద్దనుండి రూ.22,770లు స్వాధీనం చేసుకుని ఆరుగురు మందిని అరెస్టు చేసి నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైన పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ తోట హరిబాబు, పోలీసు సిబ్బంది ముత్యాలు, కరుణాకర, హోంగార్డులు నాగిరెడ్డి, రమేష్ పాల్గొన్నట్టు తెలిపారు.



ప్రమాదానికి గురైన ఆటో

ఆటో బోల్తా : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-నందలూరు

కడప-చెన్నై జాతీయ రహదారి లోని చెయ్యరు వంతెనపై అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కడప నుంచి రాజంపేటకు వెళ్తున్న ఆటో చెయ్యరు వంతెనపై అదుపుతప్పి బోల్తా పడటంతో ఆటోలోని ఆరు మందిలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఏమి కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వంతెన పై ఆటో పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. హుటాహుటిన సమీప బస్సులోని ప్రయాణికులు ఆటోను తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరణ జరిగింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

-మరో ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోలోని ఆంజనేయపురం సమీపంలో కడప-కర్నూల్ జాతీయ రహదారి చెన్నూరు హైవే వంతెనపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయా లయ్యాయి. ప్రొద్దుటూరు నుంచి కడప వెళ్తుండగా ఈప్రమాదం చోటు చేసుకుంది. చెన్నూరు వంతెనకు చెందిన గోడను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మేడా రవీంద్ర మృతి చెందాడు. శ్రీనివాసులు, ఆంజనే యులు తీవ్రంగా గాయపడ్డారు. వీరు చాపాడులోని రామేశ్వరం గంగమ్మ జాతరలో పాల్గొని కడప వస్తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిర్లక్ష్యంమే ప్రమాదానికి కారణ మన్నారు. సిఐ రామాంజులు ప్రమాద ప్రాంతానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కేసు దర్యాప్తు చేపడతామని పేర్కొన్నారు.

వైసిపి ప్రభుత్వం కూలిపోయే సమయం ఆసన్నమైంది :'ముక్కా'

ప్రజాశక్తి-పుల్లంపేట

ఐదేళ్లపాటు అబద్ధాలు, దోపిడీలు, భూకబ్జాలు, సెటిల్మెంట్‌లతో కాలం గడిపిన వైసిపి కూలిపోయే సమయం ఆసన్నమైందని రైల్వే కోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బాలిరెడ్డి పల్లె, శివాజీ నగర్ నందు ఆదివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజల కు వివరించారు. జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ను, టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఆయన తనయుడు సాయి వికాస్‌రెడ్డికి గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు. టిడిపి హాయంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో వైసిపి ఏం చేసిందో చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని మహిళలను అగ్రస్థానంలో నిలపడానికి చంద్ర బాబు కంకణం కట్టుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో గెలవాలంటే చంద్రబాబు రావాలని, అప్పుల ఊబిలోకి కురుకు పోవాలంటే జగన్ ప్రభుత్వం రావాలని అన్నారు. సైకో పోవాలి - సైకిల్‌రావాలి అనే నినాదం ప్రజల్లోకి చొచ్చుకెళ్లిందని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి రైల్వేకోడూరులో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో మాటలలో కాదు చేతల్లో చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, వాసుదేవ రెడ్డి, చలపతి, గజ్జల రమణారెడ్డి, బిజెపి నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి , అనిత దీప్తి, వేణుగోపాల్ రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు

మహిళా సంక్షేమమే ధ్యేయం :'చింతల'



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

మహిళాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాలని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని, రాంనగర్ కాలనీ, టివి రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి నవరత్నాలలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళాభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగనన్న ప్రభుత్వమే నని అన్నారు. అవినీతి రహితంగా రాష్ట్రాన్ని పాలించడంలో జగనన్నకు ఎవరు సాటి రారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక కక్ష కట్టి రాళ్లతో వేయించడం నీచమైన చర్యని అన్నారు. దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. దాడి ఘటనలో పోలీసులు చొరవ తీసుకొని సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, నాయకులు చదివే సతీష్ రెడ్డి, రెడ్డివారి వెంకటరెడ్డి రెడ్డివారి మధు రెడ్డి మహేందర్ రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, యువ నాయకుడు సాయి చరణ్ రెడ్డి, మద్దిరాల మల్లికార్జున కొవ్వూరు ఖాదరవల్లి, ఫయాజ్ వేంపల్లి బావాజీ, వేంపల్లి ఖాదర్ వలీ పాల్గొన్నారు.

బూటకపు హామీలను ప్రజలు నమ్మరు :ఎంపీ

ప్రజాశక్తి-నందలూరు

ఎన్‌డిఎ కూటమి నాయకులు ఇచ్చే బూటకపు హామీలను ప్రజలు నమ్మరని రాజ్యసభసభ్యులు మేడా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్ రెడ్డిలతో కలిసి ఆదివారం పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రాచపల్లి, ఎస్‌టి కాలనీ, గౌరీ శంకర్ కాలనీ, బిసి కాలనీ, పాటూరు ఎస్‌సి కాలనీ, తురకపల్లి, నడింపల్లి, పెద్దూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ జన రంజక పాలన సాగిస్తున్న వైసిపికే ప్రజలు పట్టం కట్టడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులకు సిఎం జగన్ పెద్దపీట వేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చారని పేర్కొన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి ఎవ్వరు ఎక్కడికి తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే పింఛన్లు, సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు వేల రూపాయల అత్యధిక పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని పేర్కొన్నారు. ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి ఓటు అడుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, సర్పంచ్ అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, జడ్‌పిటిసి గడికోట వెంకట సుబ్బారెడ్డి, ఎంపిటిసి రమేష్ రెడ్డి, గాల సుధాకర్ రెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, విజయుడు, ఇలియాజ్, వార్డ్ మెంబర్ అప్సర్, కసిరెడ్డి నరసింహారెడ్డి, మోదుగుల చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు

సిఎంపై దాడి పిరికిపంద చర్య : 'ఆకేపాటి'

ప్రజాశక్తి-సుండుపల్లి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం పిరికిపంద చర్యని రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పొలిమేర పల్లె గ్రామపంచాయతీలో ప్రచారానికి వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎంపై దాడి చేయడం సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటివి చేయడం చాలా దురదృష్టకమని ఆయన అన్నారు. మే నెలలో జరిగే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అజంతమ్మ పాల్గొన్నారు. **నిమ్మనపల్లె:** ఓర్వలేని తనంతో సిఎంపై దాడి చేశారని వైసిపి ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ సదాశివరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్ విజయాన్ని దాడులు చేసి ప్రతిపక్షాలు ఆపలేరని అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలైన టిడిపి, జనసేన, బిజెపి కుట్రలు పన్ని ముఖ్య మంత్రిపై దాడులు చేయిస్తుందని తీవ్రంగా ఆరోపించారు. సిఎంకు ప్రజల నుంచి వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేక మతిస్థిమితం చెలించిన ప్రతిపక్షాలు ఇటువంటి సిగ్గుమాలిన పనులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శశిధర్ రెడ్డి, డవ్ నాగరాజ, గోపాలకృష్ణ, రెడ్డి భాస్కర, జయరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీస్ కవాతు నిర్వహించామని ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లెలో నిర్వహించిన పోలీస్ కవాతులో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్‌పి కృష్ణారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలందరూ ఓటింగ్ లో పాల్గొని ఈసారి వందశాతం ఓటింగ్ పెంచాలని అన్నారు. స్వేచ్ఛాయుతంగా శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యం వహించి ఎన్నికలు విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం అందించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీసు వారు ప్రజలకు అండగా ఉంటారని అన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, రెవిన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



పార్కులో సరదాగా ఆడుకుంటున్న పిల్లలు

హార్సిలీహిల్స్‌లో పర్యాటకుల రద్దీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సిలీహిల్స్ పర్యాటకులతో ఆదివారం రద్దీగా మారింది. ముఖ్యంగా ముస్లిం సోదరులు వనభోజనాల్లో భాగంగా బంధుమిత్రులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో సందడి చేశారు.పిల్లలు ఆటపాటలతో కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా పలువురు పర్యాటకులు హార్సీలీహిల్స్ అందాలు ప్రకృతి రమణీయమని, వేసవి తాపం నుండి ఉపశమనం లభించిందన్నారు. పర్యాటక శాఖ అధికారులు అన్ని వసతులు కల్పించారు. ఇక వేసవి కాలం కావడంతో పర్యాటకులు నిరంతరం ఇక్కడకు వచ్చి విశ్రాంతి తీసుకుంటారు.

పవన్‌కల్యాణ్‌ను కలిసిన శివప్రసాద్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తిరుపతికి పర్యటన నిమిత్తం విచ్చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను ఆదివారం జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల కన్వీనర్ శివప్రసాద్ తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల గురించి ఈ సందర్భంగా వారు చర్చించినట్లు తెలిపారు. ఎన్నికలలో కూటమి ఘనవిజయం సాధించి జనరంజకంగా ప్రజా పాలన అందించి అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని పవన్ వివరించినట్లు తెలిపారు.

టిడిపి ప్రచార రథంపై దాడి

ప్రజాశక్తి-రామాపురం

టిడిపి పార్టీ ప్రచార రథంపై వైసిపి కార్యకర్తలు దాడిలో డ్రైవర్‌కు గాయాలైనట్లు టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కల్పనాయిని చెరువు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం టిడిపి ప్రచార రథం తిప్పుతుండుగా వైసిపికార్యకర్తలు దాడి చేయడంతో డ్రైవర్‌కు గాయపడినట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్యలు తగవనరు ఇలాంటి చర్యలు చట్ట పరంగా ఎదుర్కొంటామని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇలాంటి దాడులకు భయపడమని అన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా అభివృద్ధికి, స్టీల్ ప్లాంట్ రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కో- ఆర్డినేటర్ నల్లంసెట్టి నాగార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్.పి జయరామిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెకు చెందిన టిడిపినేత ఎస్‌పి జయరామిరెడ్డిని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ టిడిపి అధ్యక్షుడు అచ్చెంనాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి పని చేస్తానని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పర్యటించి టిడిపి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బిసిల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

బిసి మండల ప్రధాన కార్యదర్శి డక్కా రమేష్

ప్రజాశక్తి - వేంపల్లె

తెలుగుదేశం పార్టీతోనే బిసిల అభివృద్ధికి న్యాయం జరిగిందని టిడిపి బిసి మండల ప్రధాన కార్యదర్శి డక్కా రమేష్ తెలిపారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అన్నారు. టిడిపి పుట్టిందే బిసిల కోసమని అన్నారు. బిసిల ఆర్థికా భివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు బిసిలకు పెద్దపీట వేసి సముచిత న్యాయం, స్థానం ఇచ్చినట్లు చెప్పారు. బిసి సబ్‌ప్లాన్ తీసుకొచ్చింది టిడి పినే అన్నారు. టిడిపికి వెన్నెముక బిసిలేనని పేర్కొ న్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ఆదరణ కరువైందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు బిసి లంతా ఐక్యతతో కృషి చేయాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే బిసిలకు రక్షణ చట్టం అమలు చేయనున్నట్లు రమేష్ వివరించారు.



బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలై రెండు శస్త్రచికిత్సలు చేయించుకుని నంద్యాల సుబ్బరాయుడుకు వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం కడప చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బరాయుడును నాయకులు పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు వీరయ్య, రమణయ, నారాయణ, సుబ్బరాయుడు, జానకిరామ్, వెంకటరమణ, శ్రీనివాసులు, వేణప్ప, గోపి, శివ పాల్గొన్నారు.

గుంతలమయంగా చెన్నారెడ్డిపల్లె రహదారి

ఆ దారిన వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు



చెన్నారెడ్డిపల్లెలో పాడైపోయిన రోడ్డు

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డిపల్లెకు వెళ్లే రోడ్డు దారి పొడవునా గుంతలు పడి పాడైపోయింది. కంకర రాళ్లు బయటపడ్డాయి. మేజర్ పంచాయతీలోని 7వ వార్డు చెన్నారెడ్డిపల్లె గ్రామ ప్రజలు వివిధ అవసరాల కోసం వాహనాలు, కాలి నడకన నిత్యం ముద్దనూరుకు తిరుగుతుంటారు. చెన్నారెడ్డిపల్లె విద్యార్థులు దాదాపు 40 మంది ముద్దనూరులోని ప్రాథమిక, బాలికల ఉన్నత పాఠశాలలు, కళాశాలకు కాలి నడకన వస్తూ పోతుంటారు. రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో రాక పోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు, బాటసారులు నానా అవస్థలు పడుతున్నారు. తారు రోడ్డు దెబ్బతిని కొన్నేళ్లు గడుస్తున్నా కొత్త రోడ్డు ఏర్పాటు చేయలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం రోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మతులు కూడా చేపట్ట లేదని వాహనదారులు వాపోతున్నారు. వైసిపి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి అయిదేళ్లు గడుస్తున్నా కొత్త రోడ్డు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్డు మరమ్మతులు చేసి గుంతలు పూడ్చలేని దుస్థితిలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోడ్ల నుండి బైపాస్ రోడ్డులో చెన్నారెడ్డిపల్లెకు వెళ్లాలంటే 2కిలో మీటర్లు పైగా ఉంటుంది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల మీదుగా వెళితే కిలోమీటర్ పైగా దూరం తగ్గుతుంది. గుంతల రోడ్డులో ప్రయాణించాలంటే నరక యాతన పడుతున్నామని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పాడై కొన్నేళ్లు గడుస్తోంది



దారి పొడవునా గుంతలు ఏర్పడి కంకర రాళ్లు బయట పడ్డాయి. వివిధ అవసరాల కోసం వాహనాలు, కాలి నడకన గ్రామ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల రోడ్డులో తిర గాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వైసిపి ప్రభుత్వంలో కొత్త రోడ్డు ఏర్పాటు చేస్తారనుకుంటే కనీసం మరమ్మతులు కూడా చేయలేదు.

- వెంకటేష్, స్థానికుడు, చెన్నారెడ్డిపల్లె

నడిచి వెళుతూంటే రాళ్లు తగులుతున్నాయి



గ్రామం నుంచి ముద్దనూరుకు కాలి నడకన పాఠశాలకు వెళ్తుంటా. దారిలో రోడ్డుపై విపరీతంగా గుంతలు పడి కంకర రాళ్లు బయటపడ్డాయి. పాఠశాలకు పోయి వచ్చేటప్పుడు వాహనాలు తిరిగే సమయంలో చిన్న కంకరరాళ్లు వచ్చి తగులుతుంటాయి. నడిచేందుకు కూడా వీలు లేదు. పొరపాటున రాయి మీద కాలు పెడితే అంతే సంగతి. రోడ్డుపై నడవాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నాం.

- విద్యార్థి, చెన్నారెడ్డిపల్లె

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి నేత చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లె గ్రామాల్లో వైసిపి కార్యకర్తలతో కలిసి ఆ పార్టీ నేత సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. జగన్ రెండోసారి ముఖ్యమంత్రి అయితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి, ఎంపి అవినాష్‌రెడ్డి గతం కంటే భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. సిఎంపై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా జగన్‌రెడ్డి వైపు ఉన్నట్లు చెప్పారు. టిడిపి నాయకుల హామీలను ప్రజలు నమ్మడం లేదని చెప్పారు. రైతుల సంక్షేమం వైపు సిఎం జగన్‌రెడ్డి అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు కమతంరాజా, నాగన్న, పాస్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో వైసిపి నేతలు ఘనంగా నివాళులర్పించారు. జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పంచ్ రామగంగిరెడ్డి, పాములూరు సర్పంచ్ మధు ప్రభాకర్ రెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, మైనార్టీ నేత సాదక్ వలి, షాదీఖానా చైర్మన్ షేక్షావలి, మాజీ సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, మాజీ సర్పంచులు ప్రసాద్ రెడ్డి, ఉత్తయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సతీష్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి

అప్పుడు కోడి కత్తి, వివేకా హత్య.. ఇప్పుడు రాయితో దాడి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గొడ్డలివేటు, కోడికత్తి నాటకాలు అయిపోయి ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెర లేపారని యువ నాయకుడు నంద్యాల కొండారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు కపట నాటకాలను గ్రహించలేనంత అమాయకులు కారన్నారు. వేలాదిమంది పోలీసుల భద్రత మధ్య దాడి జరగడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. నిజంగా దాడి జరిగి ఉంటే సంబంధిత భవనాన్ని చుట్టుముట్టి నిందితుడ్ని పట్టుకోవడానికి పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిపై దాడి జరిగిందని విపరీతమైన ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు,పవన్‌పై మాట్లాడడం చాలా తప్పన్నారు. దాడితో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సిఎం కొత్త డ్రామా

వేంపల్లె : రాబోవు ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రాదనే భావనతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దాడికి చెందిన కొత్త డ్రామా లేపినట్లు పులివెందుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం రామలింగయ్య కాలనీలో 40 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన రామమోహన్ , సాయి, కుళాయప్ప, శివ చౌడప్ప, జగదీష్‌రెడ్డి, చిన్న కుళాయప్ప, పెద్ద బాబాయ్య, బాదుల్లా, మరికొందరికి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముత్తుకూరుకు చెందిన వై.చిన్న నరసింహరెడ్డి, వై.రామమునిరెడ్డి, వై.సుధాకర్ రెడ్డి కూడా పార్టీలో చేరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం సొంత నియోజకవర్గంలోనే ఇంత వ్యతిరేకత ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కోడికత్తి శీను కేసులో అమాయకుడిని ఎలా బలి చేశారో అదే మాదిరిగా రాయి విసిరినోడిని బలి చేసేలా చూస్తున్నట్లు చెప్పారు. నందిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మహమ్మద్ ఇనాయతుల్లా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, కిషోర్, వేమా కుమార్, డక్కా రమేష్, వీరబద్ర, సర్పంచ్ శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు.



బాల వెంకటయ్యను సన్మానిస్తున్న యాదవసంఘం

మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్యకు సన్మానం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠంలోని యాదవ సమాజ అన్నసత్రం పాలకమండలి ఆధ్వర్యంలో ఆదివారం మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపికైన బాల వెంకటయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పెరుగు నారాయణ యాదవ్, కటారు దేవ రాయలు యాదవ్, కొండపల్లి శేషగిరి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు బాల వెంకట య్యకు పూల దండలు వేసి, మెమొంటోతో సన్మానించారు. అనంతరం అన్నదాన సత్రం నిర్వహిస్తున్న కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించారు. అన్నదాన సత్రం ప్రెసిడెంట్ పెరుగు కృష్ణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు యాదవ్, కోశాధికారి పెద్దన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డేవిడ్ రాజ్

హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక జమ్మలమడుగు రోడ్డులో ఉన్న బిసి బాలికల హాస్టల్ బిల్డింగ్ శుక్రవారం రాత్రి పైకప్పు కూలిన సంఘటనలో హాస్టల్ వార్డెన్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందని, వీరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్ ఆదివారం విలేకరులతో మాట్లా డుతూ బిసి బాలికల హాస్టల్ పాతబడిన బిల్డింగ్‌లో కొనసాగుతున్నదని, బిల్డింగ్ మార్చాలని విద్యార్థినులు, విద్యార్థి, యువజన సంఘాలు పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదన్నారు. వార్డెన్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్లక్ష్యం వలన బిల్డింగ్ పైకప్పు ఊడి పడిందన్నారు. సమయానికి విద్యార్థి నులు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిం దన్నారు. ఏమైనా జరిగి ఉంటే బాధ్యత ఎవరు వహి స్తారన్నారు. విద్యార్థుల ప్రాణాలు గాలిలో పెట్టాంన్నారు. జిల్లా అధికారులు, కలెక్టర్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే హాస్టల్ బిల్డింగ్ మార్చాలని కోరు తున్నామన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని పొట్లదుర్తి, ఆంజనేయ పురం, హనుమన గుత్తి, కేజీవి పల్లిలో ఎస్ఎస్‌బి కేంద్ర బలగాలతో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహించడం లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళన పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. ప్రజల్లో భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే కవాతు నిర్వహించామని సిఐ ఈశ్వరయ్య తెలిపారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సకాలంలో సమాచారమిస్తే నష్టాన్ని తగ్గించొచ్చు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అగ్నిప్రమాదాలపై సకాలంలో సిబ్బందికి సమాచారమిస్తే జరిగే నష్టాన్ని తగ్గించవచ్చని సబ్‌జైల్ సూపరింటెండెంట్ అయ్యవారురెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పులివెందుల అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే అగ్ని ప్రమాదంలో అశువులుబాసిన సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వేసవికాలంలో ఎక్కువ అగ్నిప్రమాదాలు జరుగుతూ ఉంటాయన్నారు. ఫైర్ ఇంజన్ వెళ్లేటప్పుడు స్వచ్ఛందంగా ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యతగల పౌరులు ఫైర్‌ఇంజన్‌కు దారి ఇవ్వాలని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగి చోట ఏదైనా అవసరమైతే యువకులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఆర్‌డిఒ కార్యాలయ ఏవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించే పరిస్థితులు, కలిగే అనర్థాలు, నివారణ పద్ధతుల గురించి అగ్నిమాపక అధికారి సత్యంరెడ్డి వివరించారు. అనంతరం ప్రమాదాల సమయంలో వినియోగించే యంత్రాలు, పరికరాల పనితీరును క్షేత్రస్థాయిలో చూపించారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఏకాంత్, అగ్నిమాపక సిబ్బంది ప్రకాష్‌రావు, భాస్కర్, గంగిరెడ్డి, సుధీర్ బాబు, నీలకంఠ, ప్రశాంత్, అన్వేష్, బయపు రెడ్డి, గంగాధర్, నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మైదుకూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం

మైదుకూరు : మైదుకూరు ప్రజల దాహం తీర్చడంలో నిరంతరం శ్రమించిన మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర ఎట్టకేలకు పట్టుపట్టి ములపాక నీరు మైదుకూరుకు తెప్పించారు. ఒకవైపు తీవ్ర నీటి ఎద్దడి.. తనను గెలిపించిన ప్రజల దాహం తీర్చేందుకు సొంత ఇంటి నుంచే ఆయన నీటిని అందించారు. ఎర్ర చెరువు నింపే ప్రయత్నం చేసినా సఫలీకృతం కాకపోవడంతో ఎంపీ అవినాష్‌రెడ్డి దగ్గరికి వెళ్లి మైదుకూరు ప్రజల కష్టాలను వివరించారు. ములపాక నీరు మైదుకూరుకు తెస్తే ప్రజల దాహార్తి తీరుతుందని చెప్పారు. కడప రోడ్డులోని అనేక వీధులు తిరిగి నీటి పరిస్థితిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తనను గెలిపించిన ప్రజలకు నీటిని అందించిన మున్సిపల్ చైర్మన్‌ను ప్రజలు అభినందించారు. ములపాకు నీరు మైదుకూరుకు తెప్పించేందుకు సహకారం అందించిన ఎంపీ అవినాష్ రెడ్డికి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర ధన్యవాదాలు తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యంలో కనువిప్పు నాటకం

ఎర్రగుంట్ల : మాలెపాడు గ్రామంలో కలమల్ల పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కనువిప్పు నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై నాటకాన్ని ప్రదర్శించినట్లు కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య : వైసిపి



విలేకరులతో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసి గాయ పరచడం హేయమైన చర్యఅని వైసిపి నేత సతీష్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాములూరు గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విజయవాడలో ఆయనపై దాడి చేశారని తెలిపారు. ప్రతిపక్షం ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని సూచించారు. జగనన్నను నేరుగా ఎదుర్కోవడం చేతగాని ఇలాంటి వారికి రాజకీయాలు అవసరం లేదన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అనుకొంటే ప్రతిపక్ష పార్టీలు ప్రచారం కూడా చేసుకోలేరని తెలిపారు. బస్సు యాత్రకు అడుగడుగునా ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఓటు అనే అస్త్రం ఉపయోగించి టీడీపీకి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి చేయడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజలకు నవరత్నాలు అందించి పేదల పక్షపాతిగా ముద్రవేసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద ఓర్వలేక ప్రతిపక్షాలు రాళ్ల దాడి చేయించారన్నారు. మేమంతా సిద్ధం సభలకు వచ్చే లక్షలాది మంది జనాన్ని చూసి ప్రతిపక్షాలకు నిద్రపట్టడం లేదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డిజిపిని, కేంద్ర రాష్ట్ర ఎన్నికల ఎన్నికల కమిషన్‌ను కోరారు. వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు మాట్లాడుతూ దాడి అమానుష చర్యగా అభివర్ణించారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తూ బ్లాక్ డేగా అభివర్ణించారు. అనంతరం వైసిపి నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ మార్బుల్ శ్రీను, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గురివి రెడ్డి, గోరిగ వెంకటేష్, కౌన్సిలర్ ఉమా, సత్యబాబు, బెల్లం రాజు, శంకర్ రెడ్డి, బాషా పాల్గొన్నారు.

ఖాజీపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దాడి ప్రతిపక్షాల కుట్ర అని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి సహించలేక, ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని వైసిపి నాయకులు ఆరోపించారు. ఆదివారం స్థానిక పీడబ్ల్యూ బంగ్లా వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నల్లరిబ్బన్‌లు ధరించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంపీపీ సిద్ధిక్, మండలం కో ఆప్షన్ సభ్యులు మున్వార్ హుస్సేన్, పెద్దిరెడ్డి, ఇరగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమరేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

విభజన చట్టం అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

విభజన చట్టం అమలు ఒక్క కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉండి కూడా రాష్ట్రానికి ఏమిచేయలేకపోయిందన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రయివేట్ పరం చేస్తోందన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వమని ప్రజలకు ప్రాధేయపడి అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా 2019 నుండి ప్రజాకంటక పాలన సాగించిందన్నారు. చెత్తపన్నుతో సహా అన్ని పన్నులను పెంచేసి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతీయ పార్టీలకు ఓటేసిన బిజెపికి ఓటేసినట్లే అన్నారు. శనివారం కడప ఎంపి అభ్యర్థి షర్మిల ప్రచారసభను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామయ్య మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన ఓటును వేసే ముందు అభ్యర్థులను కాకుండా ఆయా రాజకీయపార్టీల విధానాలను అర్థం చేసుకోవాలన్నారు. జగన్ అన్ని విధాలా కడప జిల్లా ప్రజలకు మోసం చేశారని దుయ్య బట్టారు. గండికోట ప్రాజెక్ట్‌లో 22టియంసీల నీళ్లున్నప్పటికీ సర్వరాయసాగర్, పైడిపాలెంకు నీటిని విడుదల చేయాలనే ఆలోచన కూడా చేయలేదన్నారు. బటన్ నొక్కడం ప్రజలకు పన్నుల భారం మోపడం తప్ప జగన్ చేసిందేమీ లేదని రామయ్య అన్నారు.



మాట్లాడుతున్న నజీర్

కుట్ర కోణాన్ని వెలికితీయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముఖ్యమంతి జగన్ ఎన్నికల ప్రచారంలో ఉండగా విజయవాడలో శనివారం జరిగిన దాడి కులపిచ్చి, పదవీపిచ్చితో జరిగిందే అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. వైసిపి కార్యాలంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్వేశపూరితంగా కుట్రపూరితంగా ఆయనను తుదముట్టించాలనే బలమైన రాయితో దాడి చేశారన్నారు. ఒక ఇంచ్ పక్కన తగిలుంటే జగన్ చనిపోయేవారని తెలిపారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఈ దాడికి పాల్పడ్డాడన్నారు. ఇటీవల వస్తున్న సర్వేలు కూడా జగన్‌కే విజయం తథ్యం అని చెబుతున్నాయని గుర్తు చేశారు. కేంద్ర నిఘా వ్యవస్థ కూడా మూడు రోజుల క్రితం ఇదే విషయాన్ని వెల్లడించిందన్నారు. దాడిని సీరియస్‌గా తీసుకొని కేంద్ర ప్రభుత్వం విచారణ చేయాలని, ఇలాంటి సంఘటలను పునరావృతం కాకుండా చూడాలని, ఇందులోని కుట్రకోణాన్ని



మాట్లాడుతున్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

పోట్లదుర్తిలో వైసిపి ఇంటింటి ప్రచారం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పిటిసి బాలయ్య, సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



కొండయ్య స్వామితో మాట్లాడుతున్న పుట్టా సుధాకర్ యాదవ్

అవధూత కొండయ్య స్వామిని దర్శించుకున్న 'పుట్టా'

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మండల పరిధిలోని ధరణి తిమ్మాయపల్లిలోని శ్రీశ్రీశ్రీ అవధూత కొండయ్య స్వామి వారి ఆశ్రమాన్ని ఎన్‌డిఎ కూటమి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ కొండయ్య స్వామిని సన్మానించారు. కొండయ్య స్వామి ఆశీస్సులు అందించారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తారని పుట్టాను ఆశీర్వదించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన చెర్లోపల్లె వైస్ సర్పంచ్

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మండలం చెర్లోపల్లెకి చెందిన వైస్ సర్పంచ్ సురేష్ యాదవ్, రఘురాం, సువాలా పెద్ద సుబ్బయ్య, నరసింహులు , ఓబయ్య మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు భీమయ్య, పుల్లయ్య, బ్రహ్మయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రావడం తథ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు కమలాపురం ఫరూక్ అహ్మద్ తెలిపారు. ఆదివారం పుల్లూరు పంచాయతీలో చంద్రబాబు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు అన్ని విధాలా విసిగి పోయారని తెలిపారు. వైసిపి పభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేక వస్తోందన్నారు. సిద్ధం పేరుతో బస్సు యాత్రలు చేస్తూ ప్రజల డబ్బును వృథా చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కమలాపురం గౌస్, ప్రతాప్ రెడ్డి, కలెక్టర్ సత్యం, కమ్మా నరసింహులు, జెండాల బాషా, పల్లె గంగాధర్ పాల్గొన్నారు.


రెండుసార్లు ఓడిపోయా.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి

దువ్వూరు : గుడిపాడు ఎస్సీ కాలనీలో మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ రెండుసార్లు ఓడిపోయా.. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వండి.. మీకు సేవ చేసే దానికి నేను ముందుంటామని అభ్యర్థించారు. ఒకసారి అవకాశమిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి మల్పోత్ర, మండల కన్వీనర్ బొరెడ్డి రమణారెడ్డి, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

శిల్పారామంలో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరిం చాయి. ఆదివారం సాయంత్రం శ్రీ యువరాజ కళానిలయం పులివెందుల వారి శిష్య బృందంచే జానపదం, వెస్ట్రన్ నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ యువరాజ్, పరిపాలనా అధికారి సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



భారమవుతున్న పశు పోషణ

ప్రజాశక్తి - పులివెందులటౌన్

పస్తుతం పాడి రైతులకు పశుపోషణ భారంగా మారింది. పశుగ్రాసం కోసం తిప్పలు పడుతున్నారు. పాడి పరిశ్రమకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైంది. రాయితీలు , పథకాలు దూరమయ్యాయి. నిధుల రాకపోవడంతో పథకాల అందడం లేదు. గ్రాసం దొరక్కపోవడంతో గేదెలు బక్కచిక్కి పాల దిగుబడి తగ్గింది. పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా గతంలో గోకులం పథకం ఉపాధి హామీ నిధులతో పశువుల క్షేత్రాలను రాయితీలతో నిర్మించారు. కానీ ప్రస్తుతం ఈ పథకాలను నిలిపివేయడంతో రైతుకు మరింత భారం పడుతుంది. రాయితీలపై అందించే పాతర గడ్డిని ఆపేశారు. పైగా పశు నష్టపరిహారం పథకానికి నిధులు నిలిపేసి పలుమార్పులతో బీమా పథకాన్ని తీసుకొచ్చారు. ప్రీమియం పథకాల అమలు కాక పాడి రైతు ఎదురుచూస్తున్నారు. గతంలో పశువులకు నీడనివ్వడానికి గోకులాలు ఎంతగానో ఉపయోగపడేవి. అలాగే పశుగ్రాసం కోసం గడ్డి విత్తనాలు రాయితీలతో అందించేవారు. పశుగ్రాసం కూడా రాయితీతో గ్రామాలకు చేర్చేవారు. కానీ ఈ పథకాలన్నీ ఆపివేయడంతో పాడి పరిశ్రమ పై ఆధారపడిన వారికి భారం అధికమైంది. పులివెందుల నియోజకవర్గంలో 4290 పాడి రైతులు ఉన్నారు. మండలాల వారీగా చూస్తే చక్రాయపేట 910, లింగాల 650, సింహాద్రిపురం 630, పులివెందుల 530, వేముల 520, తొండూరు 390, వేంపల్లి 660 మంది పాడి పై ఆధారపడి ఉన్నారు. గతంలో రైతులు పసుపు పోషణ కోసం వేరుశనగ , జొన్న, కొర్ర తదితర పంటలు సాగు చేసేవారు. కానీ ఈ పంటల సాగు చేయడానికి ఖర్చులు అధికమవుతుండడంతో వీటిపై రైతులు విముఖత చూపారు. దీంతో పశుగ్రాసం ధరలు విపరీతంగా పెరగడంతో రైతన్నకు పశువుల పోషణ భారమై పశువులను అమ్ముతున్నారు. కొంతమంది పశువులను, తక్కువ ధరలకు అమ్ముకోలేక మేత కోసం పొలాల గట్టుల్లోకి తోలకపోయి వాటి కడుపు నింపుతున్నారు. ప్రభుత్వం పాల రేటు పెంచిందే తప్ప, పోషణకు ఎలాంటి ప్రోత్సాహం అందించలేదు. పైగా గతంలో ఇస్తున్న రాయితీలపై కోత విధించడంతో పశు పోషకులకు నష్టం వాటిల్లుతోంది. వ్యవసాయంలో రాబడి తగ్గడంతో చాలామంది రైతులు ప్రత్యామ్నాయంగా పశుపోణను ఎంచుకున్నారు, కానీ పశువులను పోషించడానికి కావాల్సిన దాణా ప్రభుత్వం అందించకపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం పాడి రైతుల కష్టాలు గ్రహించి నిధులు కేటాయించకపోతే పాల ఉత్పత్తులు తగ్గి ప్రజలపై కూడా భారం పడే పరిస్థితులున్నాయి.



పశువులకు వరిగడ్డి తెచ్చుకుంటున్న పాడి రైతులు

గతంలో ఇలా..

గత టిడిపిప్రభుత్వ హయాంలో పాల ఉత్పత్తి పెంపునకు ఏటా పశు పోషకులకు పాతర గడ్డి(సైలేజ్), దాణాతోపాటు పలు పథకాలు రాయితీపై అందించారు. ఏటా టన్నుల కొద్ది పాతర గడ్డి బేళ్లను నేరుగా గ్రామాల్లోని పశు పోషకులకు అందజేశారు. 75 శాతం రాయితీపై పాతర గడ్డికిలో రూ.2కే సరఫరా చేశారు. దాణా కూడా 75 శాతం రాయితీపై కిలో రూ.4కే సరఫరా చేసే వారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధుల కింద పశువుల సంరక్షణ షెడ్ల నిమిత్తం గోకులం, మినీ గోకులం నిర్మించారు. ఉపాధి హామీ నిధులతో ఊరూరా పశుగ్రాసం విస్తారంగా సాగు చేయించారు. అధిక సంఖ్యలో రైతులు వేసవిలో పశుగ్రాసం కొరత ఉన్న అన్నీ ప్రాంతాలకు పచ్చగడ్డి సరఫరా చేసి ఆదాయం పొందారు. వేసవి సీజన్లో పొలాలకు వెళ్లిన పశువులకు తాగునీటి సమస్య లేకుండా అందుబాటులో ఉన్న చేతిపంపుల వద్ద నీటి తొట్టెలు నిర్మించారు. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే గోకులం, మినీ గోకులం పథకాలను రద్దు చేసింది. వాటిని నిర్మించుకున్న పాడి రైతులకు బిల్లులు నిలిపేసింది. గత ప్రభుత్వ హయాంలో రాయితీపై దాణామృతం కిలో రూ.3కే అందిస్తుంటే దాని ధర రూ.6.50 లకు పెంచేసింది.

పశుగ్రాసం లేక బక్కచిక్కుతున్న గేదెలు

రాయితీపై పాతర గడ్డి ఇవ్వని కారణంగా పల్లెల్లో పశు పోషకులు వరిగడ్డి పైనే ఆధారపడాల్సి వస్తోంది. వరిగడ్డి ట్రాక్టర్ ట్రక్కు ధర రూ.20 వేల వరకు పలుకుతోంది. దీంతో కొనలేని పరిస్థితి నెలకొంది. ఎండాకాలం పాల దిగుబడి తగ్గడంతో ఆదాయం తగ్గుముఖం పట్టింది. ఐదేళ్లుగా పాతర గడ్డి పెంపకానికి ప్రోత్సాహం అందకపోవడం, రాయితీపై దాణా ఇవ్వకపోవడంతో పాడి రైతులు తీవ్రస్థాయిలో నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

పశు పోషణ భారమవుతోంది..



పశుగ్రాసం ధర పెరిగింది. పోషణ భారం అవుతోంది. వ్యవసాయంలో నష్టాలు వస్తుండడంతో ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమ ఎంచుకున్నా. ఎనిమిది సంవత్సరాల నుంచి నాలుగు పాడి పశువు పెట్టుకొని జీవనం సాగిస్తు న్నాను. పశువుల పోషణకు నెలకు ఒక ట్రాక్టర్ వరిగడ్డి రూ. 20 వేలు అవుతుంది పశుగ్రాసం విపరీతంగా పెరగడం వల్ల పశువులపోషణ భారం అయిందని వాటిని అమ్మడానికి నిర్ణయి ంచుకున్నా.

- వి. రాము , కర్ణ పాపాయపల్లి, లింగాల మండలం.

ప్రజాదరణ చూడలేకే జగన్‌పై దాడి
-కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి- పులివెందులటౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూడలేకే ఆయనపై దాడి చేశారని, దాడి చేసిన, చేయించిన వారిని శిక్షించాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్.అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారని, విజయవాడలో విశేష జన సమూహం రావడం వల్ల రోడ్ షో నాలుగు గంటలు పాటు జరిగిందని, చూడలేక కొంత మంది దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇంత జనాదరణ రావడం చరిత్రలో ఇదే అన్నారు. సమావేశంలో పులివెందుల వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర నూరుబాషా సంఘ చైర్మన్ రసూల్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కో - ఆప్షన్స్ సభ్యులు దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, వైసిపి నాయకులు వీరాంజనేయులు పాల్గొన్నారు. **దాడి హేయం : 'గడికోట'**

రాయచోటి టౌన్ : మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై జరిగిన రాళ్ళ దాడి సంఘటన హేయమైన చర్య అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల హృదయాలను చూరగొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జనం నీరాజనం పడుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రజల నుంచి జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఈ ఎన్నికలలోను గెలవలేమన్న అక్కసుతోనే రౌడీమూకలతో రాళ్ళ దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. దాడి చేసిన వారినీ గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక, ప్రజాస్వామ్యవాదులు నడుం కట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని యుటి ఎఫ్ భవన్‌లో 'రాజ్యాంగ పరిరక్షణ-సామాజిక బాధ్యత'అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నాయకత్వాన రచించబడ్డ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగం చాటుతున్న లౌకిక తత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, ఆర్థిక స్వావ లంబనలను పాలకవర్గాలు నిర్వీర్యం చేయ చూస్తు న్నాయన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కంకణబద్ధులు కావాలని, దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఆర్థిక స్వావలంబన కోసం అంబేద్కర్ చూపిన రాజ్యా ంగ మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీ యమని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా సహాధ్యక్షులు వై.రవి కుమార్, డి.సుజాతరాణి ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్య దర్శులు పర్వీన్,ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ, నాయకులు నాగరాజు, గోపీనాథ్, శివ శంకర్, శివ వరప్రసాద్, వెంకటరమణ, శివ శంకర్ రెడ్డి, బాబు, సుబ్బారెడ్డి, జి.వెంకట సుబ్బయ్య, వై.సురేష్ కుమార్, వెంకటరమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివా సులురెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, శివరాం, సాహితీ స్రవంతి నాయకులు కుమారస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిబిజి ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వరరెడ్డి



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

భారత రాజ్యాంగానికి ఐకాన్ అంబేద్కర్ : సిపిఎం

బద్వేలు : భారత రాజ్యాంగానికి ఐకాన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక కమలమ్మ నగర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సభ డి.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భారతదేశ సమాజాన్ని పునర్ నిర్మించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. అణగదొక్కబడ్డ వారి సాంఘిక సమానత్వం కోసం కృషి చేశారని, అగ్రవర్ణాల వారి దురాగతాలు బలహీనపడే వరకు, అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో ఉంటారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి చాంద్ బాషా పోరాటం కమిటీ కన్వీనర్ వెంకటరమణ, పుల్లయ్య అన్వర్ బాషా, శివ, భాగ్యలత, రవి చంద్ర, కన్నా బలరామిరెడ్డి, శ్రీనివాసులు, విజయలక్ష్మి, లతా సుమారు 500 మంది పాల్గొన్నారు.



సింహవాహనంపై విహరిస్తున్నరామయ్య

మృగరాజుపై లోకాభిరాముడు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకి క్షేత్రంలోని వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరామస్వామి క్రోధినామ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం స్వామివారు కల్పవృక్ష, సింహవాహనాలపై అధిరోహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. అనంతరం సర్వాలం కారశోభితులైన సీతా లక్ష్మణ సమేత పట్టాభిరాముడిని కల్పవృక్ష వాహనంపై అధిష్టించి తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవమూర్తులకు ఉయ్యాల మండపంలో ఊంజల్ సేవ చేశారు. రాత్రి 8గంటలకు ఉత్సవమూర్తులకు సింహ వాహనంపై మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, క్రిష్ణప్రసాద్ భట్టర్, క్రిష్ణరాజుభట్టర్, సిబ్బంది నాగరాజ, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి - కడప

ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల్లో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కడప రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ మధుసూదన్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. ఆదివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు, డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవిఎం, వివిప్యాడ్ చూపిస్తూ వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధుసూదన్